


19వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 4 ఫిబ్రవరి 2026 పేజీలు 9


### ట్రాఫిక్ రహిత సమాజం కోసం

# రాజీ లేని కృషి

## పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ

- "మా మాట విన్నారు... పని చేశారు" అడ్డగుట్ట మహిళల ధన్యవాదాల్లో గాంధీ
- మా సమస్యకు ఆయనే అండ" - అడ్డగుట్ట మహిళల నోట ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- ఇలాంటి ఎమ్మెల్యే ఉంటే భయం లేదు" - అడ్డగుట్ట మహిళల ప్రశంసల్లో గాంధీ
- అడ్డగుట్టకు అండగా నిలిచిన అరెకపూడి గాంధీ - అక్రమాలపై రాజీలేని చర్యలు
- పీఏసీ చైర్మన్ శ్రీ అరెకపూడి గాంధీ చర్యలకు మద్దతు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్ట కాలనీలో నెలకొన్న పలు ప్రజా సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి మంగళవారం పాదయాత్ర నిర్వహించారు. అడ్డగుట్ట సొసైటీ పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా రోడ్లను ఆక్రమించి, ఫుట్‌పాత్‌లపై అక్రమంగా వ్యాపారాలు నిర్వహించడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. దీంతో స్థానిక ప్రజలు, ముఖ్యంగా మహిళలు, నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై కాలనీవాసులు పలుమార్లు పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల విజ్ఞప్తులను గంభీరంగా పరిగణించిన

### నేరేడ్ మెట్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు

# నిధులు మంజూరు చేయాలి

## జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్‌కు కార్పొరేటర్ కొత్తపల్లి మీనా వినతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ :నేరేడ్ మెట్ డివిజన్‌లో వివిధ కాలనీలలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ కొత్తపల్లి మీనా కోరారు. ఈ మేరకు మంగళ వారం ఆమె, జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్ ని ఆయన కార్యాలయ ంలో కలిసి వినతిపత్రం అందజే శారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లా డుతూ నేరేడ్ మెట్, యా ప్రాల్ ప్రాంతాలలో నెలకొన్న పెండింగ్ పనులు, రోడ్లు, బాక్స్ డ్రైనేజీ నిర్మాణ పనులకు కొత్తగా ప్రతిపాద నలు అందజేస్తున్నామని తెలిపారు. కనీసం కొన్ని ముఖ్య మైన రోడ్లకైనా తక్షణమే అనుమతు లు మంజూరు చేయాలని కోరారు. అలాగే, వాయుపురి కాలనీలోని అంతర్గత రోడ్లు దెబ్బతిన్న పరిస్థితిని, అక్కడ ఎక్కువగా రిటైర్డ్, సీనియ ర్ సిటిజన్స్ నివసి స్తున్న విష యాన్ని ఆమె, కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లారు. కాలనీ అంతర్గత రోడ్లకు వెంటనే అనుమ తులు మంజూరు చేయాలని ఆమె కోరారు. తన వినతికి , జీహెచ్‌ఎంసీ కమిష నర్ సానుకూ లంగా స్పందించారని, ఆయన వెంటనే జోనల్ కమిష నర్ సంచిత్ గంగ్వార్ తో మాట్లాడి, ప్రాధాన్యత కలి గిన రోడ్లకు అనుమతులు ఇవ్వాలని ఆదేశించారని కార్పొరేటర్ కొత్తపల్లి మీనా తెలిపారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ సీనియర్ నాయకుడు కొత్తపల్లి ఉపే ందర్ రెడ్డి, నేరేడ్ మెట్ డివిజన్ ప్రెసిడెంట్ ఆదిత్య, వాయుపురి కాలనీ ప్రెసిడెంట్ జి.ఎస్.రెడ్డి, సెక్రటరీ రమేష్ కుమార్, శ్యామ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పత్తుల్లాగూడ పేదలకు పట్టాలు ఇవ్వాలి

## కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: నాగోల్ డివిజన్ పరిధిలోని పత్తుల్లాగూడ ప్రాంతంలో 58 జీ.ఓ. కింద కొందరికి ఇప్పటికే పట్టాలు మంజూరైనప్పటికీ, ఇంకా కొంతమందికి పట్టాలు అందలేదని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, పట్టాలు రాని అర్హులైన వారందరికీ వెంటనే పట్టాలు మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. పత్తుల్లాగూడ ప్రాంతంలో పేద ప్రజలు దాదాపు 70 నుంచి 80 గజాల విస్తీర్ణంలో ఇళ్లను నిర్మించుకొని నివసిస్తున్నారని, వారికి భూ హక్కుల కల్పన అత్యవసరమని ఆయన పేర్కొన్నారు.దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి , తమ సిబ్బందిని అక్కడికి పంపించి, పట్టాలు రాని అర్హులైన వారిని గుర్తించి వారికి పట్టాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలి

## జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఏస్సీ విద్యార్థుల సౌకార్యర్థం హిమాయత్‌నగర్‌లో వసతి గృహం మార్చడం జరిగిందని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నూతన వసతి గృహాన్ని సందర్శించి, వసతి గృహం,పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏస్సీ అభివృద్ధి శాఖకు సంబంధించిన అమీర్‌పేట కళాశాల వసతి గృహం,కింగ్‌కోఠిలోని అద్దె గృహంలో సరైన సౌకర్యాలు లేకపోవడంతో,ప్రత్యేక చొరవ తీసుకుని హిమాయత్‌నగర్‌లోని నూతన భవనంలోకి మార్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి,ఎ.ఎస్.డబ్ల్యు.ఓ.లు కె. మోహన్, సత్యనారాయణమూర్తి, శ్రీనివాసబాబు, ఆర్. శాంతి,వార్డెన స్వప్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి పాఠశాలలో ఘనంగా 'విద్య టు విజ్ఞాన్' సైన్స్ ఎక్స్‌పో

## 300 వర్కింగ్ మోడల్స్‌తో విద్యార్థుల మేధస్సుకు నిదర్శనం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : చింతల్ ప్రాంతంలోని త్రివేణి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన 'విద్య టు విజ్ఞాన్' సైన్స్ ఎక్స్‌పో సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ ఎక్స్‌పోలో విద్యార్థులు రూపొందించిన సుమారు 300 వర్కింగ్ మోడల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ జిల్లా మాజీ సైన్స్ అధికారి, టీఎస్ ఎఫ్ఏ వైస్ ప్రెసిడెంట్ గాంధారి ప్రభాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గ్లోబల్ సైన్స్‌లో వస్తున్న మార్పులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో విప్లవాత్మక మార్పులకు దారి తీసే క్వాంటం సైన్స్, గ్రీన్ హైడ్రోజన్ టెక్నాలజీల ప్రాధాన్యతను వివరించారు. పుస్తక జ్ఞానంతో పాటు పరిశోధనాత్మక ఆలోచన అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ శివ కీర్తన మాట్లాడుతూ విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయాలనే లక్ష్యంతో ఈ సైన్స్ ఎక్స్‌పోను నిర్వహించినట్లు తెలిపారు. చిన్న వయసు నుంచే పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించడమే త్రివేణి పాఠశాల ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ ప్రదర్శనలో భారతీయ సంస్కృతి, ఆధునిక విజ్ఞాన శాస్త్రాల అనుసంధానాన్ని విద్యార్థులు తమ నమూనాల ద్వారా చక్కగా వివరించారు. విద్యార్థులు ప్రాజెక్టులను వివరించిన తీరు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో త్రివేణి సైన్స్ ఆఫీసర్ సుబ్బారావు, సీఆర్వో వెంకట్రావు, వైస్ ప్రిన్సిపల్ నళిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జలమండలిలో 12 మంది ఉద్యోగులు పదవీ విరమణ

## పదవీ విరమణ పొందిన ఉద్యోగులను సన్మానం చేసి ఆత్మీయ వీడ్కోలు పలికిన జలమండలి అధికారులు



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి ): జలమండలిలో పనిచేస్తున్న పన్నెండు మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. వారిని తేది 03.02.2026, మంగళవారం రోజున ఖైరతాబాద్ లోని బోర్డు ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాలు చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పీ అండ్ ఏ జీఎం సరస్వతి, డీజీఎం హరి శంకర్ తో పాటు పలువురు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.


# నందనవనం అంగన్వాడి కేంద్రానికి ఎస్‌బిఐ పాన్ ఇండియా చేయూత

కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ : :ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ నందనవనం లోని అంగన్వాడి కేంద్రానికి ఎస్ బిఐ పాన్ ఇండియా చేయూతనందించింది. సిఎస్ఆర్ నిధుల క్రింద అంగన్వాడీ కేంద్రానికి నిధులు అందించారు. అందులో భాగంగా టీవీ రైస్ కుక్కర్, వాటర్ ఫిల్టర్, స్టడీ మెటీరియల్,ఆట సామాగ్రి తదితర అంగన్వాడికి సంబంధించిన వస్తువులను ఎస్బిఐ జిల్లెలగూడ బ్రాంచ్ మేనేజర్ శ్రీ వాణి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ పావని, టీచర్ అనంతలక్ష్మి లు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు ఎస్బిఐ సిఎస్ఆర్ నిధుల ద్వారా చేయూతనిచ్చేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. సిఎస్ఆర్ నిధుల ద్వారా అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అవసరమైన వస్తువులను అందించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేసారు.




# కుటుంబంలో క్యాన్సర్ ఉందా?

## మిస్డ్ కాల్ క్యాంపెయిన్ ప్రారంభించిన కామినేని ఆసుపత్రి




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, కుటుంబ చరిత్ర జన్యుపరమైన కారణాల ఆధారంగా క్యాన్సర్ ప్రమాదాన్ని ముందుగానే గుర్తించే లక్ష్యంతో కామినేని ఆసుపత్రి మిస్డ్ కాల్ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ క్యాంపెయిన్‌లో భాగంగా ఫిబ్రవరి 4 నుంచి 10, 2026 వరకు ప్రజలు 040-6905 9100 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇస్తే, క్యాన్సర్ ప్రమాదంపై నిపుణుల ఉచిత సంప్రదింపులు పొందవచ్చని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. కుటుంబంలో ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మందికి క్యాన్సర్ ఉన్నవారిని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు. వారసత్వ జన్యు మార్పుల కారణంగా కొన్ని రకాల క్యాన్సర్లు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వైద్యులు తెలిపారు. సాధారణంగా క్యాన్సర్ ఎవరికైనా వచ్చే అవకాశమున్నప్పటికీ, సుమారు 10 శాతం క్యాన్సర్లు జన్యుపరమైన కారణాల వల్ల ఏర్పడతాయని వివరించారు. ముఖ్యంగా బ్రెస్ట్, ఓవేరియన్, ప్రోస్టేట్, కొలొరెక్టల్ క్యాన్సర్లు, తక్కువ వయస్సులో క్యాన్సర్ రావడం, తరతరాలుగా కుటుంబ సభ్యుల్లో క్యాన్సర్ కనిపించడం వంటి అంశాలు జన్యు పరీక్షలకు కీలక సూచికలని పేర్కొన్నారు. ఈ క్యాంపెయిన్ సమయంలో వైద్యులు సూచించిన నిర్ధారణ పరీక్షలపై 20 శాతం రాయితీ అందించనున్నట్లు కామినేని ఆసుపత్రి ప్రకటించింది. ముందస్తుగా ప్రమాదాన్ని గుర్తించడం ద్వారా లక్ష్యిత స్క్రీనింగ్, నివారణ చర్యలు వ్యక్తిగత వైద్య సంరక్షణ సాధ్యమవుతుందని వైద్య నిపుణులు తెలిపారు. కామినేని ఆసుపత్రి జన్యు మాలిక్యులర్ మెడిసిన్ విభాగం సీనియర్ కన్సల్టెంట్ డా. అనీ క్యూ హసన్ మాట్లాడుతూ, కుటుంబ చరిత్ర వారసత్వ క్యాన్సర్ ప్రమాదానికి తొలి హెచ్చరిక అని తెలిపారు. అలాగే ఆసుపత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా. గాయత్రి కామినేని మాట్లాడుతూ, లక్షణాలు కనిపించే ముందే ప్రజలు తమ ప్రమాదాన్ని తెలుసుకుని నివారణ చర్యలు తీసుకోవాలని ఈ మిస్డ్ కాల్ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

# ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి



**మొదటి పేజి తరువాయి :**ఆయన మంగళవారం స్వయంగా రంగంలోకి దిగారు. జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి రోడ్లు, ఫుట్‌పాత్‌లపై అక్రమంగా ఏర్పాటు చేసిన ఫుడ్ కోర్టులు, షాపులను తొలగింపజేశారు. ఈ చర్యతో ట్రాఫిక్ సమస్యకు కొంతమేర ఉపశమనం లభించడంతో పాటు, కాలనీవాసుల్లో హర్షం వ్యక్తమైంది. అడ్డగుట్ట సొసైటీ మహిళలు, కాలనీవాసులు పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ, "అడ్డగుట్ట కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు ఈ రోజు కాలనీలో పాదయాత్ర నిర్వహించాం. అడ్డగుట్ట రోడ్డు నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం రోడ్డు విస్తరణ చేపడుతున్నాం. అందులో భాగంగానే అవసరమైన చర్యలపై అధికారులతో, కార్పొరేటర్‌తో కలిసి స్వయంగా నడుచుకుంటూ పరిశీలించాం" అని తెలిపారు. రోడ్లు, ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలను ఉక్కుపాదంతో తొలగిస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగనివ్వమని స్పష్టం చేశారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన ప్రయాణానికి మార్గం సుగమం చేయడమే లక్ష్యమని చెప్పారు. "వ్యాపారం చేయడం ఎవరికీ నిషేధం కాదు. కానీ ఇతర ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా రోడ్లు, ఫుట్‌పాత్‌లపై అక్రమంగా షాపులు, ఫుడ్ కార్టులు ఏర్పాటు చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు. ప్రజా సమస్యలపై నిర్దాక్షిణ్యంగా చర్యలు కొనసాగుతాయి" అని ఆయన హెచ్చరించారు. అడ్డగుట్ట కాలనీలో ఇప్పటికే అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. ఏ చిన్న సమస్య అయినా కార్పొరేటర్ దృష్టికి గానీ, తన దృష్టికి గానీ తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని పీఏసీ చైర్మన్ గాంధీ భరోసా ఇచ్చారు.

**"మా మాట విన్నారు... పని చేశారు" – అడ్డగుట్ట మహిళల ధన్యవాదాల్లో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ..** ఈ సందర్భంగా అడ్డగుట్ట మహిళలు మాట్లాడుతూ, "మా సమస్యకు ఆయనే అండ. కాలనీ సమస్యను గాంధీ విన్నారు... వెంటనే పని చేసి చూపించారు. ఇలాంటి ఎమ్మెల్యే ఉంటే మహిళలకు భయం ఉండదు" అంటూ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. మహిళల సౌకర్యం, భద్రతకు ప్రాధాన్యం ఇచ్చి తీసుకున్న చర్యలకు స్పందనగా అడ్డగుట్ట మహిళలు "అడ్డగుట్టకు అండగా నిలిచిన నేత" అంటూ ఎమ్మెల్యే గాంధీని ప్రశంసించారు. అక్రమా లపై రాజీలేని చర్యలు మహిళల్లో విశ్వాసాన్ని మరింత బలపరిచాయని వారు పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ టీపీఎస్ మధు, జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, వెస్టన్ హిల్స్ అడ్డగుట్ట సొసైటీ అధ్యక్షుడు సుబ్బారావు, స్థానిక నాయకులు దామోదర్ రెడ్డి, కోడూరి రాధాకృష్ణా, రామాంజనేయులు రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమ్మిట్‌లకు అనుమతులు ఇవ్వొద్దు : ఎస్ఎఫ్ఐ

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :అనుమతులు లేకుండానే అడ్మిషన్ల కోసం ప్రచారం చేస్తున్న కన్సల్టెన్సీల పై చర్యలు తీసుకోవాలని ఎస్ ఎఫ్ ఐ డిమాండ్ చేసింది. హైద్రాబాద్: రాష్ట్రలో ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీలు దేశవ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో ఉన్న ప్రైవేట్ యూనివర్సిటీలకు అడ్మిషన్లు చేస్తున్నామనే పేరుతో జిల్లా కేంద్రాలలో "ఎడ్యుకేషన్ సమ్మిట్స్ నిర్వహిస్తున్నారని యూనివర్సిటీల అధికారులు లేకుండా కన్సల్టెన్సులే విద్యార్థి తల్లిదండ్రులను మోసగించడానికి వారి అడ్రస్ లను సేకరించి వారిని ఆకర్షించి తన ద్వారా ఈ యూనివర్సిటీలకు పంపి డబ్బుల దండుకునేందుకు ఈ సమ్మిట్స్ నిర్వహిస్తున్నారని అలాంటి వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకొని, కన్సల్టెన్సీలపై క్రిమిచర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. అలాగే ఈ సమ్మిట్స్ జిల్లాలో ఎక్కడ నిర్వహించిన అడ్డుకుంటామని ఎస్ఎఫ్ఐ హెచ్చరిస్తుంది. ఈమేరకుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులుఎస్.రజినీకాంత్ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# సీనియర్ నాయకురాలు వసంతను పరామర్శించిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణా భవన్ సమీపంలో ఇటీవల జరిగిన తొక్కిసలాటలో గాయపడ్డ అడ్డగుట్ట డివిజన్ బీ.ఆర్.ఎస్. సీనియర్ నాయకురాలు వసంతను సికింద్రాబాద్ శాసనసభ్యులు పద్మారావు గౌడ్ మంగళవారం పరామర్శించారు. అడ్డగుట్ట లోని ఆమె నివాసంలో వసంత యోగ క్షేమాలను పద్మారావు గౌడ్ ఆరా తీశారు. కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.



# క్యాన్సర్‌ను జయించి... మళ్లీ జీవితాన్ని గెలిచిన సర్వైవర్లు

## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ అవగాహన కార్యక్రమం






హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం (ఫిబ్రవరి 4) సందర్భంగా సికింద్రాబాద్‌లోని మెడికవర్ హాస్పిటల్స్ ఆంకాలజీ విభాగం ఆధ్వర్యంలో "యునైటెడ్ బై యూనిక్" అనే నినాదంతో ప్రత్యేక అవగాహన ప్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో క్యాన్సర్‌ను జయించి ఆరోగ్యంగా కోలుకున్న సర్వైవర్లు పాల్గొని, వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించడం, సకాలంలో చికిత్స తీసుకోవడం ఎంత ముఖ్యమో తమ అనుభవాల ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా డా. నివేద్ రావు బల్మూరి, కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్ మాట్లాడుతూ, భారతదేశంలో ప్రతి సంవత్సరం సుమారు 14 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. "ప్రతి తొమ్మిది మందిలో ఒకరికి జీవితకాలంలో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. అయితే ప్రారంభ దశలో క్యాన్సర్‌ను గుర్తిస్తే 50 శాతం కంటే ఎక్కువ కేసులను పూర్తిగా నయం చేయవచ్చని అన్నారు. ప్రారంభ దశలో గుర్తి ంచిన కేసుల్లో 70 నుం చి 90 శాతం వరకు జీవన అవకాశా లు ఉంటాయని, అవగాహన లోపం వల్ల చాలామంది చివరి దశలోనే చికిత్సకు వస్తున్నారని పేర్కొన్నారు. డా. గౌతమ్, కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ మాట్లాడుతూ, క్యాన్సర్‌పై ఉన్న భయం, అపోహలే చికిత్స ఆలస్యం కావడానికి కారణమవుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న కీమోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, ఇమ్యునోథెరపీ వంటి ఆధునిక చికిత్సలతో ప్రారంభ దశలోనే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని వివరించారు. క్యాన్సర్ సర్వైవర్లు ఈ సందర్భంగా తమ పోరాట అనుభవాలను పంచుకుంటూ, సకాలంలో వైద్యులను సంప్రదించడం, క్రమం తప్పకుండా చికిత్స తీసుకోవడం వల్లే తాము పూర్తిగా కోలుకున్నామని చెప్పారు. కొత్తగా క్యాన్సర్ నిర్ధారణ అయిన రోగులకు అవగాహన కల్పించే 'ఫస్ట్ రెస్పాండర్స్'గా సర్వైవర్లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్యాన్సర్ నుంచి కోలుకున్న సర్వైవర్లు మరియు వారి కుటుంబ సభ్యులకు మెడికవర్ హాస్పిటల్స్ ఫ్యామిలీ కార్డులను పంపిణీ చేశారు. ఇది చికిత్స అనంతరం కూడా నిరంతర వైద్య మద్దతు అందించాలనే ఆసుపత్రి నిబద్ధతను ప్రతిబింబిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మెడికవర్ హాస్పిటల్స్ రోగి కేంద్రిత చికిత్స, వ్యాధి నివారణ మరియు ప్రారంభ గుర్తింపు పట్ల తమ కట్టుబాటును మరోసారి స్పష్టం చేసింది. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

# కుసుమ కుమారికి పీహెచ్‌డీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్ అండ్ హ్యూమన్ రిసోర్సెస్ (ఓడీ అండ్ హెచ్ఆర్) విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థిని సీహెచ్.వీ.ఎల్.ఎల్. కుసుమ కుమారి డాక్టరేట్ (పీహెచ్.డీ.) పట్టాకు అర్హత సాధించారు. 'విశాఖపట్నంలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పరిశ్రమను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ఉద్యోగుల పని--జీవిత సమతుల్యత' అనే అంశంపై ఆమె విశదమైన పరిశోధన నిర్వహించి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.

ఈ పరిశోధనకు గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఓడీ అండ్ హెచ్ఆర్) విభాగం పూర్వ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. సుమన్ బాబు మార్గదర్శనం వహించారు. ఈ విషయాన్ని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. డాక్టర్ కుసుమ కుమారి తన అధ్యయనంలో సంస్థాగత పరిస్థితులు, జనాభా సంబంధిత అంశాలు, రిమోట్ వర్క్ వంటి ఆధునిక పని విధానాల నేపథ్యంలో పని--జీవిత సమతుల్యతను విస్తృతంగా విశ్లేషించారు. విశాఖపట్నంలోని పది ఐటీ కంపెనీలకు చెందిన 372 మంది ఐటీ నిపుణుల నుంచి సేకరించిన డేటాను ఆధారంగా చేసుకుని, పని--జీవిత సమతుల్యత ఉద్యోగ సంతృప్తి, ఉత్పాదకతపై చూపే ప్రభావాన్ని బలమైన గణాంక పద్ధతుల ద్వారా నిర్ధారించారు. ఈ పరిశోధన ఫలితాలు ఐటీ సంస్థలు ఉద్యోగుల మానసిక శ్రేయస్సును మెరుగుపరచడంతో పాటు, సుస్థిరమైన పని విధానాలను అమలు చేస్తూ ఉద్యోగి--కేంద్రీకృత విధానాలను రూపొందించేందుకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. డాక్టర్ కుసుమ కుమారి పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించిన సందర్భంగా గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపారు.

## వెల్స్పున్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో... ప్రకృతి సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన సదస్సు

షాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 03) షాబాద్ మండల పరిధి లోని ముద్దెంగూడ గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రకృతి సేంద్రీయ వ్యవసాయంపై వెల్స్పున్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నర్సింలు ప్రత్యక్షత వహించగ అధ్యక్షత వహించగా, ఏకలవ్య ఆర్గానిక్ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ రాజవర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై రైతులకు మార్గనిర్దేశం చేశారు .ప్రకృతి సేంద్రీయ వ్యవసాయంలో ఉపయో గించే వివిధ రకాల ద్రావ ణాల త యారీ విధానాన్ని ప్రత్య క్షం గా త యారు చేసి చూపించి, వాటి ప్ర యోజనాలను రైతులకు వివరిం చారు.

# సీజ్ పేరుతో సాగుతున్న సెటిల్‌మెంట్ దందా..!

● సర్కిల్--36లో అక్రమ నిర్మాణాలకు అధికారుల అండదండలు ● సీజ్ చేస్తారు... రాత్రికి రాత్రే తెరిపిస్తారు

● టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారి 'సాయి' లీలలు బట్టబయలు ● జూబ్లీహిల్స్ అక్రమాలపై సూర్య దినపత్రికలో వరుస కథనాలు ..?






ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : నగరంలో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు ఇప్పుడు అదే అక్రమాలకు రక్షకులుగా మారారన్న తీవ్ర ఆరోపణలు ఖైరతాబాద్ జోన్‌లో సంచలనం రేపుతున్నాయి. ఫిర్యాదులు వస్తే నోటీసులు జారీ చేసి, ఆపై తెర వెనుక సెటిల్‌మెంట్లతో నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పరిపాటిగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఖైరతాబాద్ జోన్ పరిధిలోని అత్యంత కీలకమైన సర్కిల్ 36 (జూబ్లీహిల్స్)లో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై అధికారుల ద్వంద వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపణలు ఉన్నాయి. ఫిర్యాదుదారుల ఒత్తిడి ఉన్నప్పుడే నోటీసులు, పైస్థాయి నుంచి ఆదేశాలు వచ్చినప్పుడే సీజ్ చర్యలు చేపడుతుండటంతో అక్రమ నిర్మాణదారులకు భరోసా లభిస్తున్నట్టు సమాచారం. సీజ్ చేసిన భవనాల విషయంలోనే అసలు 'దందా' మొదలవుతుందన్న ఆరోపణలు మరింత కలకలం రేపుతున్నాయి. నిర్మాణదారులు టౌన్ ప్లానింగ్ అధికారులను సంప్రదించి లక్షల రూపాయల లావాదేవీల అనంతరం, సెక్షన్ అధికారి కీలక పాత్ర పోషిస్తూ హైకోర్టు నుంచి స్టేలు తెప్పిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. స్టే ముసుగులో సీజింగ్‌ను తెరిపించి అక్రమాలకు చట్టబద్ధత కల్పిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఇతర సర్కిళ్లలో సీజ్ చేసిన భవనాలను సంవత్సరాల తరబడి తెరవకుండా కఠిన చర్యలు చేపడుతుంటే, జూబ్లీహిల్స్ సర్కిల్‌లో మాత్రం స్టే చూపిస్తూ వెంటనే సీజింగ్‌ను ఎత్తివేయడం గమనార్హం. బంజారాహిల్స్ రోడ్ నెంబర్--2 అన్నపూర్ణ స్టూడియో లేన్‌లో ప్రభుత్వ స్థలంలో సిల్ట్‌తో పాటు ఆరు అంతస్తుల అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు రావడంతో సీజ్ చేసినప్పటికీ, అనంతరం తెర వెనుక లావాదేవీలతో ఆ భవనాన్ని తెరిపించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల అక్రమ నిర్మాణాలపై మీడియాలో వచ్చిన వరుస కథనాల నేపథ్యంలో ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ ప్రియాంక అలా, డిప్యూటీ కమిషనర్ శంకర్‌లు



టౌన్ ప్లానింగ్ అధికారులను పిలిపించి తీవ్రంగా మందలించినప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం ఎలాంటి మార్పు కనిపించకపోవడం విమర్శలకు దారి తీస్తోంది. కోట్ల రూపాయల జిహెచ్ఎంసి ఆదాయ నష్టానికి కారణమవుతున్న అక్రమ నిర్మాణాలపై అధికారుల మౌనం అనుమానాలకు తావిస్తోంది. సీజ్ చేసిన భవనాలను అనుమతి లేకుండా తెరిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సి ఉన్నా, వాటిని పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న అసిస్టెంట్ సిటీ ప్లానర్ సురేష్, సెక్షన్ అధికారి సాయి కిరణ్‌లపై చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత చేయి దాటే ప్రమాదం ఉందని పలువురు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి, అవినీతికి పాల్పడుతున్న అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నగరవాసులు డిమాండ్ చేస్తున్నారు.

**IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: RAJENDRA NAGAR**

O. S. No. 724 Of 2025

Between:

Smt. Chikkala Radhika, and others ... Plaintiffs

AND

TO WHOM SO IT MAY CONCERN, ...Defendants

To,

WHOM SO IT MAY CONCERN, ...Defendant No.1

Please take notice that the plaintiffs filed above Suit for Declaration to declare the plaintiffs are as the legal heirs of the deceased Late Badhe Harish If any person or persons have any objection or objections or claims they may appear before the Hon'ble Court. The above suit is posted to 09-02-2026 at 10.30 A.M., for your summons and appearance, please make convenient on that date and time. If you fails to appear on the said date and time, the matter will be decided in your absence.

(BY ORDER OF COURT)

**KASOJU YADAGIRI**

(AP3045195) **K. MAHIPLA REDDY,**

Advocates

Sri Sai Nilayam, 9-1-33/291A, Langerhouse, Hyderabad-8.

Cell: 9848827443,

**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT :: KUSHAIGUDA.**

**O.S. No. 65 of 2026**

BETWEEN

**(1). Sri. CHEGURI DASARATHA** S/o. Late CHEGURI MUTTAIAH, Aged about 70 years, Occ: Retired Employee, R/o. H.No.1-7-169/4, Kamalanagar, ECIL Post, Under GHMC Kapra circle, KAPRA MANDAL, Medchal-Malakajgiri District, Telangana State - 500062.

**(2). Mr. PAVAN KUMAR CHEGURI** S/o. CHEGURI DASARATHA, Aged about 37 years, Occ: Pvt. Employee, R/o. H.No.1-7-169/4, Kamalanagar, ECIL Post, Under GHMC Kapra circle, KAPRA MANDAL, Medchal-Malakajgiri District, Telangana State - 500062.

**(3). Mr. CHEGURI SHIVA KUMAR,** S/o. CHEGURI DASARATHA, Aged about 35 years, Occ: Pvt. Employee, R/o. H.No.1-7-169/4, Kamalanagar, ECIL Post, Under GHMC Kapra circle, KAPRA MANDAL, Medchal-Malakajgiri District, Telangana State - 500062.

**(4). Smt. MADIGALA KOMALA** D/o. CHEGURI DASARATHA, Aged about 38 years, Occ: House wife, R/o. H.No.1-7-169/4, Kamalanagar, ECIL Post, Under GHMC Kapra circle, KAPRA MANDAL, Medchal-Malakajgiri District, Telangana State - 500062.

**....Plaintiffs**

**AND**

(1). THE TAHSILDAR, KAPRA MANDAL, Medchal-Malakajgiri District, Telangana State-500 062.

(2). ALL CONCERNED

**....Defendants**

Please take notice that the above suit filed by the Plaintiffs to DECLARATION OF LEGAL HEIRS that the Plaintiffs are LEGAL HEIRS/ SUCCESSORS/SURVIVING LEGAL REPRESENTATIVES of the deceased Late. CHEGURI SUNITHA W/o. CHEGURI DASARATHA. The above suit is posted to **11-03-2026** for your appearance. If any person or persons having any objection in respect of the above claim, are hereby directed to appear either in person or through pleader with defense if any at **10-30 A.M** on the above said date before the above said Hon'ble Court, failing which the case will be heard and determined ex-parte.

(BY ORDER OF THE HON'BLE COURT)

**PARIMALA REKHA RANI**
**KURAPATI PEETHAMBER**
**T. RAJESH, Advocates**

Flat No. 1-7-175/F1, Manikanta Apartment, ECIL Post, Hyderabad-500 062. Cell No.7901286311

// COUNSEL FOR THE PLAINTIFFS. //

## నాంపల్లి మండలంలో ఘనంగా ప్రారంభం అయిన

# సి.ఎం.కప్-2025 రెండవ ఎడిషన్ క్రీడా పోటీలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లి మండల తహసిల్దార్ మహ్మద్ నయీముద్దీన్ ఆధ్వర్యంలో సి.ఎం. కప్-2025( 2వ ఎడిషన్ పోటీలు) నగరంలోని ఎల్.బి. స్టేడియంలో అట్టాహాసంగా ప్రారంభం అయ్యాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలలనుంచి వచ్చిన విద్యార్థులు ప్రత్యేకంగా పరెడ్‌ను నిర్వహించి, అందరిని ఎంతో ఆకట్టుకున్నారు. సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ సోమ శేఖర్ ఆధ్వర్యంలో ఆలియా మోడల్ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన బ్యాంబూ స్టిక్స్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా తహసిల్దార్ మహ్మద్ నయీముద్దీన్ మాట్లాడుతూ ఈ క్రీడా పోటీలు విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని,శారీరక ధృఢత్వాన్ని,సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించేందుకు ఎంతో దోహదపడేందుకోసమే ఈ పోటీలను నిర్వహించబడుతున్నాయన్నారు. నాంపల్లి మండలంలోని పాఠశాలల విద్యార్థులు కబడ్డీ, ఖోఖో,అథ్లెటిక్స్,ఫుట్‌బాల్, వాలీబాల్, కరాటే,యోగా, చెస్‌వంటి వివిధ క్రీడా విభాగాల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి జోన్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ బానోత్




వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ బి.విశ్వనాథం గుప్తా, స్కూల్ గేమ్స్ కార్యదర్శి నర్సింగ్‌రావు, స్టేడియం అడ్మినిస్ట్రేటర్ రవికుమార్, బాస్కెట్‌బాల్ కోచ్ విశాల్, బి,నాంపల్లి మండల గిర్దావర్ అశ్విన్‌కుమార్, వి.ఆర్.ఓ. పల్లేపాటి నరేష్ తదితరులు పాల్గొన్నారు. మొదటి రోజు నిర్వహించిన పోటీల్లో కబడ్డీ (బాలుర ) విభాగంలో ఆలియా ప్రభుత్వ పాఠశాల, నాంపల్లి జట్టు విజేతగా, నిలవగా, గౌతమ్ మోడల్ స్కూల్ బేగంబజార్ జట్టు రన్నప్‌గా నిలిచింది. కబడ్డీ (బాలికల) విభాగంలో గౌతమ్ మోడల్ స్కూల్ జట్టు విజేతగా నిలిచినట్లు మండల తహసిల్దార్ మహ్మద్ నయీముద్దీన్ తెలిపారు.

# అయ్యప్ప స్వామి దేవాలయం స్థలం సమస్య పరిష్కరిస్తా

## ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ కాలనీలోని అయ్యప్ప స్వామి దేవాలయం స్థలం వివాదంలో చిక్కుకోవడంతో సమస్య పరిష్కారం కోసం సహకరించాలని కోరుతు దేవాలయం కమిటి చైర్మన్ యాది ముదిరాజ్ బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అటవీ అధికారులతో మాట్లాడి దేవాలయం స్థలం సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఈద్గాలో మౌలిక వసతుల కల్పనకు కృషి : కార్పొరేటర్ నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని బాపునగర్‌లో ఉన్న ముస్లిం మైనారిటీల ఈద్గాను ముస్లిం మత పెద్దల ఆహ్వానం మేరకు శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ గారు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈద్గా ఒకేసారి వేలాదిమందిని ఏకం చేసే పవిత్రమైన ప్రదేశమని, కుల, మత, ఆర్థిక భేదాలు లేకుండా భుజం భుజం కలిపి ప్రార్థించే సామాజిక సమానత్వానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈద్గా ను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఎవరు అపోహలకు గురి కావొద్దని తెలిపారు. ఈద్గాకు సంబంధించి ఏ చిన్న సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, ఎమ్మెల్యే గారి సహకారంతో సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తాను కార్పొరేటర్‌గా గెలిచిన వెంటనే ముస్లిం సోదరుల కొరకు ఈద్గా ఆవరణలో స్టోన్ ఫ్లోరింగ్ వేయించానని, ప్రస్తుతం అది శిథిలావస్థలో ఉన్నందున త్వరలోనే సీసీ ఫ్లోరింగ్ వేయిస్తానని హామీ ఇచ్చారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని ఈద్గా, కబురస్తాన్‌లలో పరిశుభ్రత చర్యలు చేపట్టామని, పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించేందుకు సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి ప్రత్యేక చొరవ తీసుకుంటామని తెలిపారు. అలాగే మౌలిక సదుపాయాలు సీసీ రోడ్లు, స్ట్రీట్ లైట్స్, వాటర్ సప్లై తదితర సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించానని, సాధ్యమైనంత త్వరగా పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాకీర్, ఇక్బాల్, రాజ్ కుమార్, ఆజాం, గఫర్, జావేద్, ఖాదర్ ఖాన్, అశోక్, షాబాజ్ యాబా, టిల్లు, తాహెర్, దస్తగిర్, అలీం, అజాజ్, షకీల్, రియాజ్, ముక్రం, షాకీర్, గౌస్, ఖలీమ్, మహేష్ చారి, ముంతాజ్ బేగం తదితర స్థానిక ముస్లిం సోదరులు పాల్గొన్నారు.


# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు



మియాపూర్,మేజర్ న్యూస్ : రాంగ్ సైడ్ లో వాహనాలు నడిపి ప్రజలకు హాని కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మియాపూర్ ట్రాఫిక్ సీఐ ప్రశాంత్ హెచ్చరించారు. ఆల్విన్ చౌరస్తా లో వద్ద మియాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్ఐలు హరి శంకర్, పి.విఠల్ రెడ్డి సిబ్బందితో కలిసి రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తున్న వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ మేరకు ఆల్విన్ చౌరస్తా లో రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసినందుకు 7 ద్విచక్ర వాహనాలు, 6 మూడు చక్రాల ఆటో రిక్షాలు -- మొత్తం 13 వాహనాలు స్వాధీనం చేసుకుని, మియాపూర్ పీఎస్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ రోడ్డుపై రాంగ్ సైడ్ లో వాహనాలు నడిపి ప్రజలకు హాని కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా శ్రీశ్రీ మల్లికార్జున స్వామి జాతర వేడుకలు







దుండిగల్ మేజర్ న్యూస్ : బౌరంపేట, దుండిగల్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని శ్రీశ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో మంగళవారం జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ జాతర మహోత్సవాలలో బిఆర్ఎస్ఎల్పీ విప్ ఎమ్మెల్యే కె.పీ.వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి సంప్రదాయ జాతరలు మన సంస్కృతి, ఆచారాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం మల్లన్న జాతర విజయవంతంగా జరగడం పట్ల నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పల్పనూరి విష్ణువర్ధన్ రెడ్డి, నాచారం మురళి యాదవ్, బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.వి. సురేందర్ రెడ్డి, దర్శన్ రెడ్డి, ధర్మారెడ్డి, ఆకుల యాదయ్య, ఆలయ కమిటీ అధ్యక్షులు పద్మారెడ్డి ఉపాధ్యక్షులు నాచారం సురేష్ యాదవ్, చింతా మల్లేష్, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహావీర్ హరిణ వనస్థలి రాష్ట్రీయ పార్క్ ఆవలోకన్











అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః భగవాన్ శ్రీమహావీర్ జయంతిని పురస్కరించుకుని భారతీయ ప్రాణీమిత్ర సంఘ్ అధ్యక్షులు జస్‌రాజ్ శ్రీశ్రీమల్ విజయవాడ హైవే వనస్థలిపురంవద్ద కరుణ దివస్ జీవన్ శైలీ,శాఖాహార్ పై విశాల్ సంగోష్టి ని నిర్వహిస్తున్న అధ్యక్షులు తెలిపారు. మహావీర్ హరిణ రాష్ట్రీయ పార్క్ ఆవలోకన్ చేసేందుకు విశాల్ సంఘోష్టి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫ్రో. మహేంద్ర భండారి, నిర్మల్ సింఘ్వీ, రిధేష్ జాగిర్దార్‌లు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న కె.యం. ప్రతాప్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా, ఆలయ కమిటీ ఆహ్వానంతో రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతాప్ స్వామివారి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వేణుగోపాలస్వామి ఆశీస్సులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఠాకూర్ రాజేందర్ సింగ్, ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీరాములు గౌడ్, నల్ల లింగం గౌడ్, ఉల్ఫీ సత్తయ్య, నరహరి గౌడ్, ఠాగూర్ విజయేందర్ సింగ్, మురళి గౌడ్, నక్క ప్రకాష్, నార్ల కంటి శ్యామ్ కురుమ, గార శ్రీనివాస్, కమలాకర్ గౌడ్, ప్రవీణ్ జోషి, నరేష్, శాతూరు మహేష్, దన్నారం శ్రీనివాస్ గౌడ్, బలవంత్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయ కళలను కాపాడుకోవాలి

## శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 3 : ఆధునిక సమాజంలో తెలుగు బాషా, సంస్కృతి ప్రాధాన్యత తగ్గిందని సంప్రదాయ కళలు కనుమరుగు కాకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. రమణా చారి కళల పట్ల కళాకారులు పట్ల ఉన్న అభిమానంతో సంప్రదాయ కళల పరిరక్షణలో ప్రముఖంగా ఉన్నారని ప్రశంసించారు. శంకర మఠంలో కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారుడు, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ కెవి రమణ జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా హరికథా సప్తహం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుత్తా సుఖేందర్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హరి కథలు గ్రామీణ ప్రజలకు పురాణ గాథలును చేరువ చేసేవని చెప్పారు. ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. రమణాచారి జన్మ దినం అంటే కళాకారులకు నెల రోజుల వేడుక అన్నారు. కిన్నెర సంస్థ ఆయన జన్మ దినోత్సవం సందర్భంగా గత రెండు దశాబ్దాలు పైగా హరి కథా సప్తాహలని నిర్వహించి హరి కథకులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. కిన్నెర సంస్థ కార్యదర్శి రఘురాం స్వాగతం పలికిన సభలో సుబ్బారావు వందన సమర్పణ చేశారు. అనంతరం సప్పా భారతి (ఏలూరు) భీష్మ ప్రతిజ్ఞ హరి కథా గానం ఆకట్టుకుంది.

# అమరజీవి ఘంటసాల



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 31 : గాన గంధర్వుడు స్వర్గీయ పద్మశ్రీ ఘంటసాల వర్ధంతి సందర్భంగా ప్రముఖ గాయనీ గాయకులచే సప్తస్వర ఘంటసాల గానలహరి కార్యక్రమం మై హోమ్ అవతార్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, స్వరావాహిణి , శ్రీభారతి మ్యూజిక్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో మై హోమ్ అవతార్ సెంట్రల్ పార్క్ లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగీత భారతి స్వరావాహిణి అధినేత్రి పూర్ణ కోటేశ్వరి, బహుగళ గాయక కంఠీరవ, శ్రీభారతి వ్యవస్థాపకుడు చింతలపాటి సురేష్ స్వరావాహిణి కార్యదర్శి తనికెళ్ల సూర్య మీనాక్షి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఘంటసాల భౌతికంగా లేకపోయినా ప్రజల హృదయాలలో పాట రూపంలో చిరస్థాయిగా నిలిచి ఉంటాడని తెలిపారు. అనంతరం ప్రముఖ నటుడు ఉప్పలూరు సుబ్బరాయ శర్మ, 'ఘంటసాల ఆత్మీయ పురస్కారంతో పాటు నట భారతి బిరుదును, సిహెచ్ ఫణి డా. సి. హెచ్. రామారావు దంపతులకు 'ఘం టసాల ఆత్మీయ పురస్కారంతో పాటు 'ఆదర్శ భారతి' బిరుదు ప్రధానం చేశారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తున్నా : కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గౌతంనగర్ డివిజన్ ప్రజలకు గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్ని నిధుల లభ్యతను బట్టి దశల వారీగా నెరవేరుస్తున్నానని స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రామయాదవ్ తెలిపారు. మంగళవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతం నగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 8,10,12 లలో 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఆమె కొబ్బరికాయ కొట్టి లాంఛ నంగా ప్రారంభించారు. అనంతరం కార్పొరే టర్ మాట్లాడుతూ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారంతో నిధులు తీసుకుని వచ్చి పలు కాలనీలలో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఆయా పనులను నాణ్యత ప్రమా ణాలతో సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌతంనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్ పట్నాయక్, బీఆర్ఎస్ నాయకులు, కార్య కర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ సమగ్రాభివృద్దే ధ్యేయం

## కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ సమగ్రాభివృద్ధే తన ధ్యేయమ ని కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ స్పష్టం చేశా రు. మంగళవారం ఆయన, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని కళ్యాణ్ నగర్ లో 33 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ పనులను కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ మాట్లా డుతూ తన ప్రత్యేక శ్రద్ధ, చొరవతో జీహెచ్ ఎంసీ నుంచి డివిజన్ అభివృద్ధికి అవసర మైన నిధులు వస్తున్నాయని తెలిపారు. డివిజన్ లోని వివిధ కాలనీలలో త్వరలో మరిన్ని అభి వృద్ధి పనులు ప్రారంభం కాబో తున్నాయని ఆయన వెల్లడించారు. ప్రజల ఇబ్బందులను గమనించి, అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నట్లు చెప్పారు. వివిధ కాల నీలలో తాను అను నిత్యం పర్యటిస్తూ, నేరు గా ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా తమ కాలనీలలో అపరి ష్కృతంగా ఉన్న సమస్యలన్నీ చక చకా పరిష్కారం అవుతుండటంతో ఆయా కాల నీల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. తన ప్రత్యేక కృషి, శ్రద్ధ, పట్టుదలతో తన హయంలో ఈ పనులు అన్ని పూర్తి అవుతుండటం ఆనందంగా ఉందని కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవా సులు శ్రీమన్నారాయణ, భాస్కర్, సింగ్, సురే ష్, సోమేశ్వరరావు, శైలజ, రాహత్, కిరణ్, కృష్ణ,ఓంరాజ్, చంద్రకళ, శర్మ, వెంకటరమణ, కృష్ణ, భాను శంకర్, రహమత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

# విద్యే పునాది - కళాశాల మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి : టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఈ రంగాల్లో నిధుల కేటాయింపులో ఎలాంటి లోటు ఉండదని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి కూకట్ పల్లిలోని ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. కళాశాలలో నెలకొన్న సమస్యలను ప్రిన్సిపాల్ రమేష్ గారి దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం కళాశాలలో సుమారు 3400 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, అయితే తగినంత భవనాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. సుమారు 20 సంవత్సరాల క్రితం నిర్మించిన పాత భవనాలే ప్రస్తుతం ఉపయోగంలో ఉన్నాయని, కొత్త భవనాల నిర్మాణం జరగకపోవడంతో విద్యార్థులను సరైన రీతిలో అకామిడేట్ చేయడం కష్టంగా మారిందని వివరించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వెంటనే కొత్త భవనాల నిర్మాణం అవసరమని సూచించారు. ఈ సమస్యపై బండి రమేష్ సానుకూలంగా స్పందించారు. కళాశాల మౌలిక వసతుల సమస్యను ఉన్నతాధికారులు, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలంటే మౌలిక వసతులు అత్యంత కీలకమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, తాము వేణు, సతీష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గంధం రాజు, కృష్ణరాజు పుత్, మైకేల్, వినోద్, రంగమోహన్, ఫణికుమార్, అరవింద్, గోపాల్ చౌదరి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సైనికుడు హరి నారాయణ జన్మదిన వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మాజీ సైనికు డు హరి నారాయణ జన్మదిన వేడుకను ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం అలయ్ బలయ్ టీం సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో వారందరి ఆనందోత్సా హాల నడుమ ఆయన కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా అలయ్ బలయ్ టీం సభ్యులు ఆయనను పూలబొకే, శాలువాతో ఘనంగా సన్మానించి హార్థిక జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు. హరినారాయణ భారత దేశా నికి చెందిన సేవలను ఈ సందర్భంగా అల య్ బలయ్ టీం సభ్యులు కొనియాడారు. ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజే సిన వారిలో శ్రీశైలం, రఘునాథ్, శంకర్ గౌడ్, భాస్కర్ రెడ్డి, అజయ్, విజయ్, నాగరాజు, శర్మ, సంగమే శ్వర్, బసవప్ప, మాధవ్ యాద వ్, భాస్కర్ చారి, అమర్నాథ్ గౌడ్, మోహన్, రాజేష్ ఉన్నారు.

# పార్కుల అభివృద్ధి పనుల పూర్తి చేయాలి : కార్పొరేటర్ పావని




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గాంధీనగర్ డివిజన్ లోని పార్కుల సుందరీకరణ అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ మంగళవారం సంబంధిత అధికారులు యుబిడి డిప్యూటీ డైరెక్టర్ చంద్రకాంత్,సూపర్వైజర్లు శ్యామల,విశాల్ మరియు బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ కలిసి డివిజన్ లోనీ పలు పార్కు లను సందర్శించి,అభివృద్ధి పనులను అధికారులకు వివరించారు. అందులో భాగంగా చిక్కడపల్లి లోని పీపుల్స్ పార్క్ కొరకు రూ: 5.50 లక్షలు,జనతా పార్క్ రూ:2 లక్షల నిధులు మంజూరు చేయించామని,వెంటనే కావలిసిన అభివృద్ధి పనులను మొదలు చేయాలని అన్నారు.వాటితో పాటు అశోక్ నగర్ లోని శేషా పార్క్ లో నిలిచిపోయిన పెండింగ్ పనులు కొనసాగించి పూర్తి చేసి అభివృద్ధి సుందరీకరణ పూర్తైన పార్కులను ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు టి.గోపాల్, శ్రీకాంత్, దామోదర్,పీ.నర్సింగ్ రావు,సత్తి రెడ్డి ,వాణి శాస్త్రి,సురేష్ రాజు,ఆనంద్ రావు,డేవిడ్,ప్రశాంత్, మరియు స్థానికులు,కాలనీవాసులు శంకర్ శాస్త్రి,ఈశ్వర్,సాయి, ప్రేమ్ కుమార్,ఆంజనేయులు,రామకృష్ణ,సుబ్బారావు,రవీందర్ గుప్తా,కృష్ణ చారి,చంద శ్రీనివాస్, శ్రీకాంత్,రమేష్ సెట్, వెంకటేశ్వరరావు,రిషి, తదితరులు పాల్గొన్నారు.

# ఆద్యంతం ఆసక్తికరం – అగ్‌లూమినా అద్భుతం

● రాబోయే తరం – విద్యార్థులదే గళం ● ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ముఖ్య కార్యదర్శి డా. కె. ఎస్. జవహర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః పాతికేళ్ల ప్రయాణం...వేలాది మందికి విద్యా బుద్ధులు నేర్పి వాళ్లను తీర్చిదిద్దిన ప్రస్థానం.... ఇదీ హైదరాబాద్ మలక్‌పేట్ లోని సెయింట్ జోసెఫ్ స్కూల్ గొప్పదనం. ఈ శుభ తరుణాన్ని పురస్కరించుకొని సిల్వర్ జూబ్లి వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. అగ్ లూమినా ప్రతిభను ప్రకాశింపచేస్తూ గొప్పదనాన్ని చాటుకుంటూ థీమ్‌తో వనస్థలిపురం డివిజన్ పరిధి హస్తినాపురంలోని జి.ఎస్.ఆర్ కన్వెన్షన్‌లో రెండు రోజుల పాటు కార్యక్రమం గ్రాండ్‌గా జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ముఖ్య కార్యదర్శి డా. కె.ఎస్. జవహర్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాల ప్రిన్సిపల్ ఛీఫ్ కమీషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ ఎం. అనిల్‌కుమార్, ఐఆర్ఎస్ తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ డా.వి.బాలక్రిష్ణారెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సిఈఓ ఐఏఎస్ అధికారి ధాత్రిరెడ్డి, ప్రిన్సిపాల్ యు.ఎ సుందరి కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యారంగంలో 25 ఏళ్లుగా సెయింట్ జోసెఫ్ స్కూల్ అందిస్తున్న సేవలను ఈ వేడుకలు ప్రతిబింబించాయి. పాతికేళ్ల పాఠశాల ప్రస్థానాన్ని కళ్లకు కట్టాయి. 9వ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన ఏ విజన్ దట్ బికేమ్ ఎ లెగసీ అనే నృత్య నాటిక విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో భాగంగా ఐసిఎస్ ఈ 2025 బోర్డు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బంగారు పతకాలు అందజేశారు. రెండు రోజుల అగ్ లూమినా సిల్వర్ జూబ్లి సాంస్కృతిక ఉత్సవం అత్యంత వైభవంగా ముగిసింది.




## కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌ను కలిసిన కె.కె. ఎన్‌క్లేవ్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



మియాపూర్,మేజర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ను ఆయన వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ నూతన కార్యవర్గ సభ్యులను శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని, ఏ సమస్య అయినా వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కోటేశ్వరరావు, దుర్గాప్రసాద్, వెంకటేశ్వర్ రావు, నవీన్ రెడ్డి, రమేష్ రెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ డి.సి.పి కోటేశ్వర్‌రావుకు నూతన సంవత్సరం డైరీ అందజేసిన గంగం శివశంకర్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఎస్సీ రైట్స్ ప్రొటెక్షన్ సమితి రూపొందించిన నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను మంగళవారం షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి ప్రతినిధులు రాచకొండ అడిషనల్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ కోటేశ్వర్‌రావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ చైర్మన్ గులాబ్ శ్రీనివాస్, ఎస్సీ రైట్స్ ప్రొటెక్షన్ సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గంగం శివశంకర్, సికింద్రాబాద్ నాయకులు కె. నవీన్‌రావు, ప్రభు షిండే పాల్గొన్నారు.



## 12న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి : సిఐటియు జిల్లా కమిటి సభ్యులు చింతపల్లి కృష్ణయ్య




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః కార్మికుల హక్కుల సాధన కోసం ఈనెల 12వ తేదీన జరుగనున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు ఆలేట ఎల్లయ్య, చింతపల్లి కృష్ణయ్యలు తెలిపారు. ఈ మేరకు హయత్‌నగర్ సర్కిల్, ఎల్బీనగర్ సర్కిల్ పరిధిలోని జిహెచ్ఎమ్‌సి కార్మికులను కలిసి సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలను నిర్ణయించాలని, 12 గంటల పని విధానం రద్దు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్‌చేశారు.

# జనవాసాల మధ్య చెత్త డంప్

**చెత్తతో పాటు జంతు కళేబరాలు వేస్తున్నారు**

**తీవ్ర దుర్గంధం, ఈగలు, దోమలతో ఇబ్బందులు పడుతున్నాం**

**అధికారులు, నాయకులు చెత్త వేయకుండా చొరవ చూపాలన్న ఆధ్యాత్మిక, సామాజిక వేత్త సిహెచ్. వి. ఆర్. కె మూర్తి**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి ఎన్జీఓస్‌కాలనీ గ్రంథాలయం ప్రధాన గేటు ముందు జనవాసాల మధ్య ఎక్కడ నుంచో తీసుకువచ్చిన చెత్తను డంప్ చేస్తున్నారు. చెత్తతో పాటు జంతు కళేబరాలు, వ్యర్థ పదార్థాలు తీసుకువచ్చి వేయడం వల్ల తామంతా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని కాలనీ వాసులు వాపోతున్నారు. చెత్త డంప్ చేయడం వల్ల ఈగలు, దోమలతో పాటు తీవ్ర దుర్గంధం మధ్య ఉండాల్సిన దుస్థితి ఉందన్నారు. ఈ విషయంపై సిబ్బందికి ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదనికాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై అధికారులు, ప్రజా ప్రతినిధులు కల్పించుకొని జనవాసాల మధ్య చెత్త వేయకుండా చూడాలని ఈ సందర్భంగా కాలనీ వాసుల తరపున ఆధ్యాత్మిక, సామాజిక వేత్త సిహెచ్.వి.ఆర్.కె మూర్తి కోరారు.




# ఓబిసిల కోసం ప్రత్యేక కాలమ్ చేర్చాలి

**ఓబిసిలను మరోసారి మోసం చేసిన కేంద్ర ప్రభుత్వం**

**జనగణనలో ఓబిసి కాలమ్ ఏర్పాటు చేర్చాలి**

**బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః కేంద్ర ప్రభుత్వం ఓబిసిలను మరోసారి మోసం చేసిందని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం కులగణన చేస్తాన ని మరోసారి ఓబిసిలను మోసం చేస్తుందన్నారు. జనగణనలో ఎస్సి, ఎస్టీల మాదిరిగానే ఓబిసిల కోసం ప్రత్యేక కాలమ్ బాక్స్‌ను ఏర్పాటు చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. దేశ జనాభాలో సగానికి పైగా ఓబిసిల జనాభా గణన కోసం ప్రత్యేక కాలమ్ చేర్చకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశంలో ఓబిసి సామాజిక వర్గానికి చె ందిన ఎంపిలు అందరూ నోరు విప్పి కులగణనలో ఓబిసిల కోసం ప్రత్యేక కాలమ్ బాక్స్‌ను ఏర్పాటు చేసేవరకు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలన్నారు. బిజెపి పార్టీ మొదటి నుంచి ఓబిసిల కు వ్యతిరేకంగా మారిందన్నారు. ఓబిసిల కోసం ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేసే వరకు ఓబిసిలు మరో మండల్ ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఓబిసిల జనాభా ను లెక్కించడానికి కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తుందని అజయ్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో బిజెపి పార్టీకి ఓబిసిలు ఓటు ద్వారా తగిన గుణపాఠం చెబుతారని ఆయన వెల్లడించారు.

# పార్టీ ఏదైనా బిసిలను గెలిపించుకుందాం

**మున్సిపల్ ఎన్నికల్లో బడుగు బలహీనవర్గాల అభ్యర్థులకు ఓటేద్దాం**

**బడుగుల రాజ్యాదికారం కోసం ముందుకు సాగుదాం**

**అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాదం**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః కామారెడ్డి డిక్లరే షన్‌ను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని, ఎన్నికల్లో బడుగు బలహీనవర్గాలకు చెందిన అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించుకోవాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం పిలుపుని చ్చారు. 42 శాతం బిసి రిజర్వేషన్లు ఇస్తానని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బడుగులను మోసం చేసిందని అందుకోసం మున్సిపల్ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా తమ సత్తాచాటాలని,తద్వారా బడుగుల రాజ్యాధికారం దిశగా అణగారిన వర్గాలు ముందుకు సాగాలని జగన్నాదం ఆకాంక్షించారు.

## స్మశాన వాటిక సమస్యపై మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి ప్రాంతంలో 50 సంవత్సరాలుగా కొనసాగుతున్న స్మశాన వాటికను తొలగించాలన్న ప్రతిపాదన స్థానిక ప్రజల్లో ఆందోళన సృష్టించింది. కొత్త కాలనీ నివాసులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నప్పటికీ, స్మశాన వాటికను తొలగిస్తే సుమారు 50 వేల మంది ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతాయని గ్రామస్థులు తెలిపారు. అదేవిధంగా, ఎంపీపీ, మున్సిపల్ కార్పొరేషన్ కాలంలో ఈ స్మశాన వాటిక అభివృద్ధికి నిధులు కూడా కేటాయించబడ్డాయి. ఈ నేపథ్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మంగళవారం ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని కలిసి సమస్యపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ స్మశాన వాటిక అనేక సంవత్సరాలుగా ప్రజలకు ఉపయోగపడుతోందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచి దానిని కొనసాగించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపై స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు సంబంధిత అధికారులతో సమగ్రంగా పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, స్థానిక గ్రామవాసులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసిన చందానగర్ పోలీసులు



చందానగర్,మేజర్ న్యూస్ : వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకుని పట్టపగలు గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని చందానగర్ పోలీసులు, సైబరాబాద్ ఎస్ఓటీ, సీసీఎస్ బృందాలతో కలిసి అరెస్ట్ చేశామని చందానగర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో శేరిలింగంపల్లి ఏసీపీ సిహెచ్ వై. శ్రీనివాస్ కుమార్ తెలిపారు. చందానగర్ పోలీసులకు రెండు చైన్ స్నాచింగ్ కు సంబంధించి రెండు వేర్వేరు ఫిర్యాదులు అందాయన్నారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ నెల 31వ తేదీ మధ్యాహ్నం బీహెచ్ఈఎల్ ఓల్డ్ ఎంఐజీ కాలనీ పరిధిలోని రామాలయం టెంపుల్ రోడ్డులో నడుచుకుంటూ వెళుతున్న 72 ఏళ్ల వృద్ధ మహిళ మెడలోని బంగారు గొలుసును తెంచుకుని నిందితుడు పరారయ్యాడని తెలిపారు. అదే సమయంలో సమీపంలో మరో 73 ఏళ్ల వృద్ధ మహిళను అడ్డగించి ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కొని అక్కడి నుంచి పారిపోయాడు. సాంకేతిక ఆధారాల సాయంతో నిందితుడు రంగారెడ్డి జిల్లా లింగంపల్లి గోపినగర్‌కు చెందిన డి. రాజేష్ (32)గా గుర్తించామని తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని, చోరీకి గురైన బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.శేరిలింగంపల్లి జోన్ డీసీపీ సీహెచ్. శ్రీనివాస్, ఐపిఎస్., ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి పర్యవేక్షణలో శేరిలింగంపల్లి జోన్ అడిషనల్ డీసీపీ ఉదయ్ రెడ్డి నేతృత్వంలో ఈ కేసును ఛేదించారు. అతి తక్కువ సమయంలో కేసును ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేయడంతో పాటు చోరీ సొత్తును రికవరీ చేసిన సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి వద్ద తగలబడిన బైక్



రాయదుర్గం,మేజర్ న్యూస్ : మాదాపూర్ లోని దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి వద్ద ఓ బైక్ తగలబడింది. రన్నింగ్ బైక్ లో మంటలు చెలరేగడంతో అప్రమత్తమైన వాహనదారుడు బ్రిడ్జి పైన పార్కింగ్ చేయగా బైక్ పూర్తిగా తగలబడింది. దీంతో ఆ ఫ్లైఓవర్ పై భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొనింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మంటలు ఆర్పి వేసి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

# ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి చొరవతో వాటర్ బూస్టర్ ఏర్పాటు : బీఆర్ఎస్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి డివి జన్ పరిధిలోని కేసీఆర్ బస్తీ, పిల్లి నర్సింగ్ రావు కాలనీ, నానా హిల్స్ లలో నూతనంగా వాటర్ బూస్టర్ ఏర్పాటు చేయడంతో స్థానికు లు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఈ పనులను బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు,కెసిఆర్ బస్తీ అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్, బీఆర్ఎస్ నాయకులు గౌలీకర్ దినేష్, నవాబ్, కాశీనాథ్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాలనీలలో లో ప్రెజర్ నీటి సమస్య పరిష్కరించిన మల్కాజిగిరి ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి ఆయా కాలనీల ప్రజలు తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలి యజేశారు. అనేక సంవత్సరాలుగా ఈ కాలనీలలో లో ప్రెజర్ నీటి సమస్య తీవ్రంగా ఉండేదని, దీంతో తాగునీటి కోసం స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురైనారని చెప్పారు. ఈ సమస్యను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళడంతో ఆయన వెంటనే స్పందించి, సంబంధిత జలమండలి అధికా రులతో మాట్లాడారని చెప్పారు. వాటర్ ప్రెజ ర్ పెరుగుదల కోసం అవసరమైన ప్రాంతాల్లో బూస్టర్లు ఏర్పాటు చేయించారని వారు తెలిపారు. ఎమ్మెల్యే చొరవతో ఎట్టకేలకు ఈ దీర్ఘ కాలిక సమస్యకు పరిష్కారం లభించడంతో కాలనీల ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.



అలాగే ఈ పనిని సమ యానికి పూర్తి చేయడంలో సహకరించిన జలమండలి జీఎం సునీల్, డీజీఎం అర్షిత, ఏఈ నవీన్ లకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సాయిబాబా హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతీక

## శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : మతం కన్నా మానవత్వమే గొప్పది అని, శిరిడీ సాయిబాబా హిందూ, ముస్లిం ఐక్యతకు సజీవ ప్రతీకగా నిలిచారని శంభీపూర్ క్రిష్ణ అన్నారు. మంగళవారం పటాన్‌చెరువు నియోజకవర్గం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాయిపల్లి గ్రామంలో వావిలాల ప్యాక్స్ వైస్ చైర్మన్ సందయ్యగారి ఇంద్రసేన ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ షిరిడీ సాయి బాబా దేవాలయ వార్షికోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంభీపూర్ క్రిష్ణ మాట్లాడుతూ, శ్రీ షిరిడీ సాయి బాబా దేవాలయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, తాజా మాజీ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, భరత్ కుమార్, దుండిగల్ మున్సిపల్ బీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ శామీర్పేట్ రంగయ్య, జనరల్ సెక్రటరీ కొల్తూరు మల్లేష్ ముదిరాజ్, ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 15వ తేదిన మేడ్చల్ పూడూర్‌లోని శ్రీఉమియా థామ్‌లో "విశాల్ లోక్ డయారో" కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని పరమ పూజ్యులు సంత్ శిరోమణి రామచంద్ర డోంగ్రేజీ మహరాజ్ 100వ జయంతిని పురస్కరించుకుని ఇంజపూర్‌లోని శ్రీరామచంద్ర డోంగ్రేజీ మహరాజ్ గోశాల సహాయోగార్థ్ ఈనెల 15వ తేదిన సాయంత్రం 6.30 గంటలకు మేడ్చల్ గూడూర్ గ్రామంలోని శ్రీఉమియా థామ్‌లో "విశాల్ లోక్ డయారో" కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ రాష్ట్రంకు చెందిన సుప్రసిద్ధ గౌరవ్‌వంత లోక్ సంగీత్ కార్యక్రమాన్ని హిందీ భాషలో ప్రదర్శిస్తున్నట్లు ,ఇందులో వివేక్ సాంక్లా,శృతి పటేల్, హక్కా భా గడ్వి లు పాల్గొంటున్నట్లు జస్మత్ పటేల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో గో ప్రేమికులు,గో సంరక్షకులు,హిందూ బంధువులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఆయన కోరారు.

# తక్షణమే డంపింగ్ యార్డ్ సమస్యను వెంటనే పరిష్కరించాలి : ఆకుల సతీష్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని డంపింగ్ యార్డ్‌ను తక్షణమే తొలగించి, శాస్త్రీయ విధానంలో చెత్త నిర్వహణ చేపట్టాలని కోరుతూ మంగళవారం ఆకుల సతీష్ స్థానిక కాలనీ వాసులు, డబుల్ బెడ్‌రూమ్ నివాసులతో కలిసి డంపింగ్ యార్డ్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ చెత్త తరలింపు కాంట్రాక్టర్లను రద్దు చేసి, జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని సర్వే నెంబర్ 186లో డబుల్ బెడ్‌రూమ్‌ల మధ్య 2020లో ఓపెన్ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రతిరోజూ సుమారు 180 టన్నుల చెత్తను డబుల్ బెడ్‌రూమ్ ప్రాంతంలోని ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లో డంప్ చేసి, అక్కడి నుంచి జవహర్‌నగర్‌కు తరలిస్తున్నారని అన్నారు. ఈ ప్రక్రియ వెనుక కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా గత ఏడు సంవత్సరాలుగా ఒకే ట్రాన్స్‌పోర్ట్ స్టేషన్ కంపెనీకి రూ.15 నుంచి రూ.25 కోట్ల విలువైన టెండర్లు దక్కేలా చేశారని ఆరోపించారు. ప్రతి సంవత్సరం సుమారు రూ.5 కోట్ల వరకు చెల్లింపులు జరిగాయని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజాప్రతినిధులు, అధికారులు కమిషన్ల రూపంలో దండుకున్నారని, ప్రస్తుతం కూడా అదే కొనసాగుతోందని విమర్శించారు. కార్పొరేషన్ స్థాయిలో కేవలం రూ.5 కోట్లతోనే ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసే అవకాశం ఉన్నప్పటికీ, చెత్త తరలింపును కాంట్రాక్టర్లకు లీజుకు ఇవ్వడం వెనుక కమిషన్లే కారణమని ఆరోపించారు. చెత్త తరలింపులో అవకతవకలపై




2025లో విజిలెన్స్ కమిషన్ కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్న సమయంలో ఎలాంటి చెల్లింపులు చేయవద్దని ప్రస్తుత డిప్యూటీ కమిషనర్ లేఖ ఇచ్చారని, అయినప్పటికీ 2020 సంవత్సరానికి సంబంధించిన రూ.3.5 కోట్లను నిబంధనలకు విరుద్ధంగా ఎలా చెల్లిస్తారని ప్రశ్నించారు. డంపింగ్ యార్డ్ కారణంగా డబుల్ బెడ్‌రూమ్ నివాసులు గత రెండేళ్లుగా దుర్గంధం, దోమలు, ఈగలు, వ్యాధుల ముప్పు, చెత్త నుంచి వచ్చే కలుషిత నీరు రోడ్లపైకి రావడం, వీధి కుక్కల సమస్య వంటి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, ప్రస్తుత ప్రభుత్వం కూడా పరిష్కరించకపోవడం బాధాకరమన్నారు. తక్షణమే డంపింగ్ యార్డ్‌ను తరలించాలని, అప్పటివరకు జగద్గిరిగుట్టలో జీహెచ్ఎంసీ అమలు చేస్తున్నట్లుగా కంప్రెస్డ్ ట్రక్స్ సిస్టమ్ ద్వారా ప్రతిరోజూ చెత్తను తరలించే విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గత ఏడు సంవత్సరాలుగా చెత్త తరలింపులో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిబ్రవరి 28లోపు చర్యలు తీసుకోకపోతే మార్చి నెలలో అన్ని కాలనీల ప్రజలతో కలిసి డంపింగ్ యార్డ్ వద్ద భారీ ధర్నా నిర్వహిస్తామని ఆకుల సతీష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, ఈశ్వర్ రెడ్డి, పాండు, మోహన్, నందు కుమార్, రజిత, రోసమ్మ, అశోక్ కుమార్, బాచుపల్లి డబుల్ బెడ్‌రూమ్ సభ్యులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE I ADDL JCJ CUM VTH JFMC Malkajigiri District, at Medipally O.S.No.25 of 2026**

**Between:**
Kakani Naga Lakshmi and Another ...Plaintiffs
and
**1. The Tahsildar / MRO**
Ghatkesar Revenue Mandal, Ghatkesar, Medchal Malkajigiri District, Telangana State.
**2. All Concerned** ...Defendants

Please take notice that the above Plaintiffs has filed the above suit for declaration to declare them as legal heirs of the deceased late: Chilakalapudi Sarojanamma W/o Late. Chilakalapudi Srirama Chandra Rao who was died on 12-05-2016 intestate, leaving behind the Plaintiffs1 and 2 as the legal heirs, and only surviving legal heirs/ successors .The above suit is posted for your appearance on 03-03-2026.Hence, if any person or persons having any objections /interest in respect of the claim made by the Plaintiffs may appear before the above said Hon'ble court at 10:30 am on the above said date in person or through the counsel, failing which the matter will be decided in your absence according to the law.

**SCHEDULE OF PROPERTY**

All that piece and parcel of land bearing Plot No.644 with total extent of 266 sqr yrds in survey no 564 and 565 situated at Jayapuri Colony, Ghatkesar Village, Ghatkesar Mandal and Municipality, Medchal Malkajigiri District **Bounded by:** North: Plot No.650, South: Plot No 638, East: Road 25", West: Plot No.645.

**//BY THE ORDER OF THE COURT//**

**V.Kiran Kumar, K.Madan Mohan Reddy, Jyothi Prakash Singh, Mallela Karuna Suta**
Advocates - Hyderabad. Mobile No 7386928266

# అంబీర్ చెరువు వాకింగ్ ట్రాక్ అధ్వాన్న స్థితి

● చీకటి రాజ్యంలోకి మారిన వాకింగ్ ట్రాక్ ● ఏడాది గడిచినా వెలగని వీధి లైట్లు ● ఇబ్బందుల్లో వాకర్లు, పట్టించుకోని అధికారులు



కూకట్‌పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువు చుట్టూ ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్ ప్రస్తుతం తీవ్ర నిర్లక్ష్యానికి గురై దయనీయ స్థితికి చేరుకుంది. ఉదయం, సాయంత్రం వేళల్లో ఆరోగ్యానికి వ్యాయామం కోసం వందలాది మంది ప్రజలు ఇక్కడికి వస్తున్నప్పటికీ, చెరువు పరిసరాల అశుభ్రత, భద్రతా లోపాలు వాకర్లను తీవ్రంగా కలవరపెడుతున్నాయి. చెరువు చుట్టూ చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వ్యాపిస్తోంది. వాకింగ్ ట్రాక్ ఇరువైపులా చెత్త, మురుగు నిలిచిపోవడంతో నడవడానికి వచ్చిన వాకర్లు ముక్కు మూసుకుని నడవాల్సిన పరిస్థితి నెలకొంది. కనీస శుభ్రత చర్యలు లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. ఇదే కాకుండా చెరువులో నుంచి పాములు, ఇతర క్రిమికీటకాలు వాకింగ్ ట్రాక్‌పైకి రావడం వల్ల మహిళలు, పిల్లలు, వృద్ధులు భయాందోళనకు గురవుతున్నారు. భద్రతా చర్యలు పూర్తిగా లేని పరిస్థితుల్లో సాయంత్రం వేళల్లో నడవాలంటే వాకర్లు వెనకడుగు వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరింత ఆందోళన కలిగించే అంశం ఏమిటంటే, సుమారు ఏడాది క్రితం విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటి వరకు వాటికి వీధి లైట్లు బిగించలేదు. ఫలితంగా సాయంత్రం వేళల్లో వాకింగ్ ట్రాక్ పూర్తిగా చీకట్లో మునిగిపోతోంది. వెలుతురు లేకపోవడంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని వాకర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువు పరిసరాల్లో చెట్ల సంరక్షణ, మౌలిక వసతుల కల్పన, భద్రతా ఏర్పాట్ల విషయంలో సంబంధిత అధికారులు



పూర్తిగా విఫలమయ్యారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనీస నిర్వహణ లేకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి అంబీర్ చెరువును శుభ్రపరచాలని, వెంటనే వీధి లైట్లు ఏర్పాటు చేయాలని, వాకింగ్ ట్రాక్ అభివృద్ధికి తక్షణ చర్యలు తీసుకోవాలని పరిసర ప్రాంతవాసులు, వాకర్లు డిమాండ్ చేస్తున్నారు.

## నాబార్డ్ ప్రొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ కరదీపికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: రుణాల మంజూరులో ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రత్యేకంగా బ్యాంక్ అధికారులను సూచించారు. మంగళవారం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయంలో నాబార్డ్ ప్రొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ కరదీపికను బ్యాంకు అధికారులతోకల్సి జిల్లా కలెక్టర ముఖ్య అతిథిగా విచ్చేసి,లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాబార్డ్ ప్రతి జిల్లాకు ప్రతి ఏటా ప్రొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్‌ను సిద్ధం చేస్తుందని,ప్రాధాన్యతా విభాగంలో జిల్లాలో అందుబాటులో ఉన్న భౌతిక,ఆర్థిక సామర్థ్యాన్ని అంచనా వేస్తుందన్నారు. దీని ఆధారంగా చేసుకుని జిల్లాలోని లీడ్ బ్యాంక్,జిల్లాలోని వివిధ బ్యాంకులద్వారా అమలు చేయడానికి వార్షిక క్రెడిట్ ప్లాన్ (డి.సి.పి.)ని సిద్ధం చేస్తుందన్నారు. హైదరాబాద్ జిల్లాకు సంబంధించి ఈ ఏడాది 2026-2027 కోసం సూక్ష్మ,చిన్న,మధ్యతరహా సంస్థలు (ఎంఎస్ఎంఈ)కోసం రూ.1,33,606.40కోట్లు, ఏగుమతి క్రెడిట్‌కోసం రూ.569.90కోట్లు, విద్యా రుణాలకోసం రూ.917.86 కోట్లు,గృహ రుణాలకోసం రూ.4,387.06కోట్లను ఆర్థిక అంచనా వేసిందన్నారు. ఇతర ప్రాధాన్యత రంగాలకోసం రూ.1,728.01కోట్లను జిల్లా మొత్తం ప్రాధాన్యత రంగానికి రూ. 1,41,208.93 కోట్లుగా నాబార్డ్ ఆర్థిక అంచనా వేసిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏస్బీఐ ఎల్ డి ఎం పిఎన్‌విఎల్‌ఎస్ మూర్తి,డి.డి.ఎం. నాబార్డ్ హర్ష రఘురామ్,అఖిల్ పున్నా, సి.ఈ.వో. డి సిబిబిఐ జె. భాస్కర సుబ్రహ్మణ్యం,ఇతర బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాంగ్ రూట్ డ్రైవింగ్‌తో ప్రాణసంకటం

## ట్రాఫిక్ ఏసిపి కట్ట హరి ప్రసాద్ హెచ్చరిక

అమీర్‌పేట్,మేజర్ న్యూస్:గమ్యస్థానాలకు త్వరగా చేరుకోవాలనే తొందరలో కొందరు వాహనదారులు అనుసరిస్తున్న రాంగ్ రూట్ డ్రైవింగ్ పద్ధతి ప్రాణాంతకంగా మారుతోందని ట్రాఫిక్ ఏసిపి కట్ట హరి ప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు.మంగళవారం ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉమేష్ చంద్ర విగ్రహం కూడలిలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ఆయన స్వయంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాంగ్ రూట్‌లో వస్తున్న పలువురు వాహనదారులను ఆపి నిబంధనలు ఉల్లంఘించడం వల్ల కలిగే అనర్థాలపై వారికి అవగాహన కల్పించారు.కేవలం సమయాన్ని ఆదా చేసుకోవాలనే ఉద్దేశంతో చేసే ఇటువంటి చిన్న పొరపాట్లు,ఎదురుగా నిబంధనలు పాటిస్తూ వచ్చే వారికి శాపంగా మారి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన హితవు పలికారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో ఏసిపి మాట్లాడుతూ..రాంగ్ రూట్ డ్రైవింగ్ వల్ల రోడ్డు ప్రమాదాలు జరగడమే కాకుండా బాధితులు అంగవైకల్యానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమ నిబంధనలపై కనీస అవగాహన కలిగి ఉండాలని, బాధ్యతాయుతంగా వాహనాలను



నడపాలని కోరారు.వాహనదారులలో మార్పు తీసుకువచ్చేందుకు గాను ఈ స్పెషల్ డ్రైవ్‌ను వారం రోజుల పాటు నిరంతరాయంగా కొనసాగిస్తామని ఆయన వెల్లడించారు.నిబంధనలను అతిక్రమించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని,కేవలం జరిమానాలతో సరిపెట్టకుండా శాఖాపరమైన చర్యలు కూడా తీసుకుంటామని స్పష్టం చేశారు .ట్రాఫిక్ నిబంధనలను పదే పదే ఉల్లంఘించే అలవాటున్న వాహనదారులపై పోలీసులు ఉక్కుపాదం మోపనున్నారన్నారు. అటువంటి వారి డ్రైవింగ్ లైసెన్స్‌లను రద్దు చేయడంతో పాటు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఏసిపి హెచ్చరించారు.సురక్షితమైన ప్రయాణం కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,పోలీసు సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ సీఐ మహేష్,జూబ్లీహిల్స్ ట్రాఫిక్ అడిషనల్ సీఐ శేఖర్,ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ ఎస్ఐలు రాంబాబు,నవీన్ రెడ్డితో పాటు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొని వాహనదారులకు అవగాహన కల్పించారు.

## రౌడీ షీటర్లకు కఠినమైన హెచ్చరిక జారీ

### ఇన్‌స్పెక్టర్ ఆర్ వెంకటేశ్వర్లు



సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : రౌడీ షీటర్లను లేక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆర్. వెంకటేశ్వర్లు మంగళవారం పోలీస్ స్టేషన్ కు హాజరు కావాలని పిలిపించారు. హాజరైన రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చి, మంచి ప్రవర్తనను కొనసాగించాలని మరియు భవిష్యత్తులో ఎటువంటి చట్టవిరుద్ధమైన లేదా సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని కఠినమైన హెచ్చరిక జారీ చేశారు. వారు క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడపాలని, లేకుంటే చట్ట ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు.

## దీన్ దయాళ్ నగర్‌లో మురుగు నీటి సమస్యకు చెక్

### కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని దీన్ దయాళ్ నగర్ లో మంగళవారం కొత్తగా ఆర్సీసీ పైపులైన్ పనులు ప్రారంభమై నాయి. ఈ పనులను డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, జీహెచ్ ఎంసీ ఏఈ నవీన్, సూపర్ వైజర్ సాగర్ తో కలిసి పరిశీలించారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, మాట్లాడుతూ, దీన్ దయాళ్ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 5 వద్ద గతంలో ఉన్న పాత డ్రైన్ శిథిలావస్థకు చేరడంతో స్థానికులు మురుగు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తెలిపారు. కాలనీ వాసుల అభ్య ర్థన మేరకు కొత్తగా ఆర్సీసీ పైపులైన్ వేయిస్తు న్నానని, దీంతో మురుగు నీటి సమస్యకు ఇక చెక్ పడినట్టేనని కార్పొరేటర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డిస్ట్రిక్ట్ కౌన్సిల్ మెంబెర్ ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు



సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# ఈశాన్య భారతానికి విస్తరిస్తున్న హైదరాబాద్ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్

## మేఘాలయ ప్రభుత్వంతో ఎంఓయూలకు సంతకాలు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైద రాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ప్రముఖ స్వచ్ఛంద సంస్థ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ( జీసీఎఫ్ ) ఈశాన్య భారత దేశంలో తన కార్యకలాపాలను విస్తరిం చడంలో కీలక ముందడుగు వేసింది. ప్రముఖ శస్త్రచికిత్స క్యాన్సర్ నిపుణుడు డాక్టర్ చిన్నిబాబు సుంకవల్లి స్థాపించిన ఈ సంస్థ, మేఘాలయ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుని క్యాన్సర్ అవగాహన మరియు స్క్రీనింగ్ కార్యక్రమాలను ఈ ప్రాంతంలో ప్రారంభించనుంది. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా, ఫిబ్రవరి 2026 నుంచి మేఘాలయ రాష్ట్రఓ లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ప్రకటించింది. గత 12 సంవత్సరాలుగా క్యాన్సర్ అవగాహన, ముందస్తు గుర్తింపు మరియు రోగులకు సహాయక సేవల రంగంలో ఈ సంస్థ విశేషంగా సేవలందిస్తోంది. ఈ విస్తరణకు ప్రేరణగా, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ 11వ వార్షికోత్సవ వేడుకల్లో తెలంగాణ గౌరవనీయ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ చేసిన విజ్ఞప్తి నిలిచింది. ఈ సందర్భంగా ఆయన, ఈశాన్య రాష్ట్రాలకు కూడా జీసీఎఫ్ సేవలను విస్తరించాలని కోరుతూ, వైద్య రంగంలో కరుణ, మానవత్వం ఎంత ముఖ్యమో ప్రస్తావించారు. "మనం 3జీ, 4జీ, ఇప్పుడు 5జీ గురించి మాట్లాడుతున్నాం. కానీ అత్యంత ముఖ్యమైన 'జీ' అనేది గుడ్‌నెస్ (మంచితనం)," అని గవర్నర్ వ్యాఖ్యానించారు. గవర్నర్ దృష్టికోణానికి స్పందనగా, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఇప్పుడు తన సేవలను మేఘాలయకు విస్తరిస్తోందని డాక్టర్ చిన్నిబాబు తెలిపారు. "సేవలు అందని ప్రాంతాలకు నాణ్యమైన క్యాన్సర్ స్క్రీనింగ్, అవగాహన చేరవేయడమే మా లక్ష్యం," అని ఆయన అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం మరియు షిల్లాంగ్‌లో జరుగుతున్న '2వ మేఘాలయ క్యాన్సర్ కాన్‌క్లేవ్2026' సందర్భంగా, అధికారికంగా జీసీఎఫ్ వే స్క్రీనింగ్ మోడల్ను ప్రారంభించనున్నట్లు డాక్టర్ చిన్నిబాబు ప్రకటించారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ స్థాపన వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం క్యాన్సర్ భారాన్ని తగ్గించడం కేర్, క్యూర్, కాంపాషన్ (చికిత్స, సంరక్షణ, కరుణ) అనే త్రిసూత్రాల ఆధారంగా సేవలందించడమేనని ఆయన వివరించారు. కాలక్రమేణా ఈ లక్ష్యం ఒక సమగ్ర ఆరోగ్య ఉద్యమంగా రూపాంతరం చెందిందన్నారు. 2025లో, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ 61,000 మందికి పైగా వ్యక్తులకు స్క్రీనింగ్ నిర్వహించి, 1,000కు పైగా క్యాన్సర్ కేసులను ప్రారంభ దశలోనే గుర్తించింది. 2026లో లక్ష మందికి పైగా స్క్రీనింగ్ చేయడం లక్ష్యంగా ఫౌండేషన్ పనిచేస్తోంది.

# రికార్డు అమ్మకాలతో దూసుకెళ్లిన సోనాలికా 10 నెలల్లో 1.51 లక్షల ట్రాక్టర్లు

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశపు నంబర్–1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ సోనాలికా ట్రాక్టర్స్ 2026 ఆర్థిక సంవత్సరంలో అద్భుతమైన అమ్మకాల ప్రదర్శనతో మరో మైలురాయిని అధిగమించింది. ఏప్రిల్'25 నుంచి జనవరి'26 వరకు 10 నెలల వ్యవధిలో అత్యంత వేగంగా 1,51,604 ట్రాక్టర్ల వై టి డి మొత్తం అమ్మకాలను నమోదు చేసి, తన 30వ వార్షికోత్సవ సంవత్సరానికి ఘనమైన ఆరంభాన్ని ఇచ్చింది. రైతులకు 'గెలుపు శక్తిని' అందించాలనే బ్రాండ్ వాగ్దానానికి ఇది స్పష్టమైన నిదర్శనంగా నిలిచింది. భవిష్యత్ అవసరాలకు సిద్ధంగా ఉన్న హెవీ–డ్యూటీ సాంకేతికతలతో కూడిన ట్రాక్టర్ల ద్వారా వివిధ ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతూ, సోనాలికా స్థిరమైన వృద్ధిని కొనసాగిస్తోంది. పెరుగుతున్న యాంత్రీకరణ, గ్రామీణ మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు దీర్ఘకాలిక డిమాండ్‌కు బలంగా మారుతున్న తరుణంలో, దేశవ్యాప్తంగా చేపట్టిన బ్రాండ్ బలోపేత కార్యక్రమాల ద్వారా రైతు–ముందస్తు విధానాన్ని మరింత బలోపేతం చేసింది. కేవలం 30 సంవత్సరాల్లోనే ఒక చిన్న పట్టణ సంస్థగా ప్రారంభమైన సోనాలికా, నేడు భారతదేశంలో 3వ అతిపెద్ద ట్రాక్టర్ బ్రాండ్‌గా, ప్రపంచవ్యాప్తంగా 5వ అతిపెద్ద ట్రాక్టర్ బ్రాండ్‌గా ఎదిగింది. పోదుపైన ఇంజనీరింగ్, అసమానమైన ఉత్పాదక స్థాయి, తిరుగులేని రైతు–మొదటి దృష్టితో సంస్థ హెవీ–డ్యూటీ ట్రాక్టర్లు రైతులకు దీర్ఘకాలిక వృద్ధి ఆస్తులుగా నిలుస్తున్నాయి. ఈ విజయంపై స్పందించిన ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రామన్ మిట్టల్ మాట్లాడుతూ, 10 నెలల్లోనే 1.51 లక్షల ట్రాక్టర్ల అమ్మకాలు సాధించడం రైతుల నమ్మకానికి ప్రతిబింబమన్నారు. రబీ సీజన్‌లో మంచి విత్తనాలు, వ్యవసాయం–అనుబంధ రంగాలకు బడ్జెట్ కేటాయింపులు, జీఎస్టీ సంస్కరణలు యాంత్రీకరణను వేగవంతం చేస్తాయని పేర్కొన్నారు. రైతులకు ఉత్పాదకత, విశ్వసనీయత, విలువను అందించే భవిష్యత్–సిద్ధ సాంకేతికతతో భారత వ్యవసాయాన్ని బలోపేతం చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.



# ఎమ్మెల్యే మల్లారెడ్డికి చేదు అనుబవం

## రాజీనామా చేయాలని డిమాండ్..?

తెలంగాణ బ్యూరో: మేడ్చల్ నియోజకవర్గంలో తీవ్రంగా కొనసాగుతున్న తాగునీటి సమస్యను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి వెంటనే రాజీనామా చేయాలని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి డిమాండ్ చేశారు. నిజంగా ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే, పదవులు–ప్రభావం ఉపయోగించి లేదా సొంత నిధులు ఖర్చు చేసి అయినా ప్రజలకు నీరు అందించాల్సిన బాధ్యత మల్లారెడ్డిపై ఉందన్నారు. కానీ ప్రజల దాహాన్ని పట్టించుకోకుండా రాజకీయ స్వార్థమే ప్రధానంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం మేడ్చల్ పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సుధీర్ రెడ్డి మాట్లాడారు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మేడ్చల్ జిల్లాలోని మూడు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎల్లంపేట్ మున్సిపల్‌లో 24 వార్డులకు గాను 18 వార్డులు కాంగ్రెస్ గెలుచుకుంటుందని స్పష్టం చేశారు.

**బీ–ఫారమ్‌లు పంపిణీ -- ఐక్యతే విజయానికి పునాది ...** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బీ–ఫారమ్‌లు ఇచ్చామని, నాయకులు–కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేస్తే మున్సిపాలిటీ చైర్మన్ పీఠాలు కాంగ్రెస్‌వే అవుతాయని తెలిపారు. పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని, ఎవరు పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా పనిచేసినా క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.

**బీఆర్ఎస్ పాలనపై విమర్శలు..** గత ప్రభుత్వ పాలనలో ప్రజలు దోపిడికి గురయ్యారని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి నాశనం చేశారని ఆరోపించారు. అప్పుల భారంతో కుంగిపోయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం దశలవారీగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. మున్సిపల్ ఎన్నికల పోటీ పూర్తిగా కాంగ్రెస్–బీఆర్ఎస్ మధ్యే ఉంటుందని, ఇతర పార్టీలకు ప్రాధాన్యం లేదని వ్యాఖ్యానించారు.

**మల్లారెడ్డిపై వ్యక్తిగత ఆరోపణలు..** డబ్బులు పెట్టి టికెట్ కొనుగోలు చేసే రాజకీయాలకు కాంగ్రెస్‌కు పొంతన లేదని, వ్యాపార ప్రయోజనాల కోసమే మల్లారెడ్డి రాజకీయాల్లోకి వచ్చారని సుధీర్ రెడ్డి ఆరోపించారు. పైప్‌లైన్ సమస్య కారణంగానే ప్రస్తుతం నీటి ఇబ్బందులు ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే దీనికి శాశ్వత పరిష్కారం చూపుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, గౌడవెల్లి మాజీ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు గువ్వ రవి, మాజీ కౌన్సిలర్ కౌడ మహేష్, నాయకులు శివశంకర్, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కలకొండ కనకదుర్గా ఆలయంలో వైభవంగా దేవిత్రయ యజ్ఞం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 03): మాడ్గుల మండలం కల కొండ గ్రామంలోని కనకదుర్గా ఆల యంలో మంగళవారం దేవిత్రయ యజ్ఞం అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహిం చారు. కనకదుర్గా ఆలయ 20వ వార్షి కోత్సవ వేడకల్లో భాగంగా ఆలయ ధర్మకర్త గొర్రె రాజవర్ధన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ నకిరెకంటి లక్ష్మ మ్మబు చ్చమయ్య, ఆలయకమిటి ఆధ్వర్యంలో అర్చకులు రాజశేఖర శర్మ మంత్రో చ్చరణల మధ్య మహాగణాధిపతి పూజ, పుణ్యావాచనము, మంతపారాధన, దీక్షా కంకణాధారణ, ఋత్వికరణము, పంచగవ్యప్రాశన, ధ్వజపతాకావిష్కరణ, అఖండ దీపారాధన, వేదికా పూజలు, అగ్ని ప్రతిష్టాపన, మహాసరస్వతీ హావణము, భగవద్గీతా హావణము, మహానివేదన, సాయంత్రం ప్రదోశపూజ, అమ్మవారికి కుంకుమార్చన, మంత్ర పుష్పం కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు

# మతిస్థిమితం లేని వ్యక్తిని కుటుంబీకులకు అప్పగించిన పోలీసులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 03): మహబూబ్‌నగర్ జిల్లా బాలనగర్ మండలం గుడిబండతాండకు చెందిన బాణావత్ రాంచంద ర్ (55) అనే వ్యక్తి మతిస్థిమితం లేక తన నివాస ప్రాంతం నుండి కడ్తాల్ మండలకేంద్రం అన్మాస్‌పల్లి చౌరాస్తాకు చేరుకొని తిరుగుతుండగా స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న కడ్తాల్ పోలీసులు సదరు వ్యక్తిని సురక్షితంగా పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి వివరాలు సేకరించారు. అనంతరం మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తి తెలిపిన వివరాల మేరకు సి.ఐ గంగాధర్ అతని కుటుంబ సభ్యులకు సమా చారం అందించారు. దీంతో సదరు వ్యక్తి భార్య భీమి, కుటుంబసభ్యులు మంగ ళవారం కడ్తాల్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని తప్పిపోయిన రామచందర్‌ను తమ గ్రామానికి తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా రామచందర్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కడ్తాల్ పోలీస్‌వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో కడ్తాల్ ఎస్.ఐలు వరప్రసాద్, చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి

★టీ పీసీసీ ప్రధానకార్యదర్శి ఎనుగు జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్(పిభ్రవరి 03): కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేస్తే పార్టీ బలోపేతం అవుతుందని టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఏనుగు జంగారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచారకమిటీ సహాయ కార్యనిర్వాహక సభ్యులు సరికొండ మల్లేష్ ఆధ్వర్యంలో మంగళవారం కందుకూరు మండలంలోని కొత్తూర్, దావూద్‌గూడ తండ, పెద్దమ్మ తండ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామకమిటీలను ఎన్నుకున్నారు. కొత్తూరు గ్రామ కమిటీ అధ్యక్షునిగా పాశం శ్రీనివాస్, దావూద్‌గూడ తండ అధ్యక్షులుగా రాత్లావత్ వెంకట్ రామ్ నాయక్, పెద్దమ్మ తండా అధ్యక్షులుగా సబావత్ మోహన్ నాయక్‌ల ఎన్ను కున్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు విస్లావత్ శ్రీను నాయక్, హన్మంత్ నాయక్, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, చిర్ర సాయిలు, ఏఎంసీ డైరెక్టర్ యు గేందర్ గౌడ్, నాయకులు సిలివేరు పరమేష్, ఎగ్గిడి కృష్ణ, శేఖర్, యాదగిరి, కుమార్, జ్ఞానేశ్వర్, నిరంజన్, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారాయణ స్కూల్‌లో మాస్టర్ చెఫ్ కార్యక్రమం...



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ ( జనవరి 03 ) :పట్టణంలోని నారాయణ స్కూల్‌లో మాస్టర్ చెఫ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పాఠశాల విద్యార్థులు పలు రకాల తినుబండారాలను స్వీట్స్, వాల్ నట్స్, కేక్ వంటి అనేక రకాల పదార్థాలను తయారు చేసి స్టాల్స్‌లో ప్రదర్శించగా తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు తిను పదార్థాలను కొనుగోలు చేసి రుచి చేశారు. పాఠశాల ఏజీఎం వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపల్ మాధవి, ఏఓ శ్రీధర్, వైస్ ప్రిన్సిపల్ సంధ్య తదితరులు మాస్టర్ చెఫ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన పదార్థాలను తీసుకోవాలని, జంక్ ఫుడ్ జోలికి పోవద్దు అని పోషకాలతో కూడిన ఆహారపు అలవాట్లు మన జీవన శైలిని మెరుగుపరుస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయ బృథం తదితరులు పాల్గొన్నారు.